TELANGANA RISING
CURE - PURE - RARE

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

సెప్టెంబర్ 2026

Vol. VIII, Issue 42

# గురువే దారిచూపే దీపం

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు




టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
T-SAT



TSAT.TV
SEPTEMBER 2026
Vol. VIII, Issue 42
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



అక్షరాన్ని నేర్పిన తొలి గురువు నుంచి.. జీవితాన్ని ఎలా చూడాలో నేర్పిన ప్రతి ఉపాధ్యాయుడి వరకు మన ఎదుగుదల వెనుక ఓ గురువు ముద్ర ఉంటుంది. అందుకే సెప్టెంబర్ 5న జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం కేవలం వేడుక కాదు... మన జీవితాలను తీర్చిదిద్దిన గురువులను స్మరించుకునే గొప్ప సందర్భం. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గురువుకు మన సమాజం ఇచ్చే గౌరవానికి ప్రతీక. కాలం మారింది... బోధనా పద్ధతులు మారాయి... తరగతి గది కూడా డిజిటల్‌గా మారుతోంది. పుస్తకాలు, బ్లాక్‌బోర్డుల స్థానంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ కంటెంట్, ఆన్‌లైన్ బోధన అందుబాటులోకి వచ్చాయి. అయినా విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, సరైన దిశలో నడిపించే గురువు అవసరం మాత్రం ఎప్పటికీ మారదు. ఈ డిజిటల్ యుగంలో తెలంగాణలో టి-సాట్ ఒక డిజిటల్ ఉపాధ్యాయుడిగా కీలక సేవలు అందిస్తోంది. పాఠ్యాంశాలు, పోటీ పరీక్షల బోధన, ఉద్యోగార్థులకు మార్గదర్శనం, ఉపాధ్యాయులకు శిక్షణ వంటి కార్యక్రమాలను టెలివిజన్, డిజిటల్ వేదికల ద్వారా అందిస్తూ.. నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి చేరువ చేస్తోంది. తరగతి గదికి దూరంగా ఉన్న విద్యార్థులకూ టి-సాట్ ఒక నిరంతర విద్యా వేదికగా నిలుస్తోంది. మంచి ఉపాధ్యాయుడు పాఠాన్ని మాత్రమే బోధించడు.. ఆలోచనను, ఆత్మవిశ్వాసాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచుతాడు. సమాచారం అందరికీ అందుబాటులో ఉన్న ఈ కాలంలో దాన్ని జ్ఞానంగా, జ్ఞానాన్ని నైపుణ్యంగా, నైపుణ్యాన్ని విజయంగా మార్చే దిశ చూపేది గురువే. సమాజ భవిష్యత్తును నిర్మించే ప్రతి ఉపాధ్యాయుడికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక వందనాలు. తరగతి గదిలో అయినా... డిజిటల్ వేదికపై అయినా... గురువు పాత్ర ఎప్పటికీ వెలకట్టలేనిది.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరెంట్ అఫైర్స్: ఆగస్ట్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- మనోమిత్ర: డ్రగ్స్ బారిన పడిన పిల్లలు.. తల్లిదండ్రులు గమనించాల్సిన సంకేతాలు
- రైతుమిత్ర: వానాకాలం కూరగాయల సాగులో మెళకువలు
- టి-సాట్ ఛానళ్లలో ఈవారం ప్రత్యేక ప్రసారాలు


## విద్యా, ఉద్యోగ వార్తలు

కొడంగల్ లో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.



సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి నిర్వహించుకున్నారు. కొడంగల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. వారితో గ్రూప్ ఫోటో దిగి, కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫోటో సోషల్ ఎగ్జిబిషన్ ను సందర్శించారు. 28వ స్థానం నుండి 17వ స్థానానికి విద్యలో రాష్ట్రాన్ని తీసుకురావడంలో గురువులదే కీలకపాత్ర అన్నారు. "జ్ఞానాన్ని, వివేకాన్ని అందిస్తూ నిత్యం స్ఫూర్తినిస్తూ, మార్గనిర్దేశం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల పాత్ర అమూల్యమన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతో పాటు, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం అని పేర్కొన్న సీఎం. దేశ ప్రగతికి బాటలు వేసే గురువుల జ్ఞానం, మార్గదర్శనం, అంకితభావం, స్ఫూర్తి.. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి" అని ఆకాంక్షించారు.

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి) ఆధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 07

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 08

### GENERAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో టి-సాట్ చక్కటి మార్గదర్శకత్వం...

Continued on Page 10

### MANOMITHRA

పిల్లల ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చే కోపం, చిరాకు, ఒంటరిగా ఉండటం, చదువుపై ఆసక్తి తగ్గడం, నిద్ర వేళల్లో మార్పులు, తరచూ...

Continued on page 14

### RAITHUMITHRA

కూరగాయల సాగులో అధిక వర్షం కారణంగా ఏర్పడే సమస్యలను బట్టి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలుసుకోవాల్సిన విషయాల...

Continued on page 15

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## 7,437 పోలీస్ పోస్టులు.. టీజీపియార్బీ ఛైర్మన్ తో ప్రతేక లైవ్



తెలంగాణ పోలీసు నియామక మండలి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ పోలీసు నియామక ప్రక్రియలో ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక, జైళ్ల శాఖ, డ్రైవర్, మెకానిక్, వేలిముద్రల విభాగం సహాయ ఎస్ఐ తదితర 7,437 పోస్టులకు ఆగస్టు 19న దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం టిసాట్ ప్రత్యేకంగా టీజీపీఆర్బీ బోర్డ్ ఛైర్మన్ తో లైవ్ ప్రసారాలు నిర్వహించింది. ప్రాథమిక రాత పరీక్ష, శారీరక కొలతలు, తుది రాత పరీక్షలకు సంబందించి అభ్యర్థులకు ఉన్న అన్ని రకాల సందేహాలకు ఈ కార్యక్రమంలో వీవీ శ్రీనివాస రావు సమాదానాలు తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలనుండి అభ్యర్థులు పెద్ద ఎత్తున కాల్ చేసి సమాదానాలు తెలుసుకున్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు సెప్టెంబర్ 7 వరకు గడువు



తెలంగాణలో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును సెప్టెంబర్ 7 వరకు పొడిగిస్తూ ఇంటర్ విద్యామండలి నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో పాటు గురుకులాలు, మోడల్ స్కూళ్లకు కూడా ఈ గడువు వర్తిస్తుంది. ఇప్పటివరకు ప్రవేశం పొందని విద్యార్థులు గడువులోగా గుర్తింపు పొందిన కళాశాలలో చేరాలని అధికారులు సూచించారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 31

- మాజీ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రామన్ మెగసెసే జననం – 1907
- మరియా మాంటిస్సోరి పుట్టినరోజు (ఇటాలియన్ విద్యావేత్త - మాంటిస్సోరి విద్యను కనుగొన్నారు) – 1870
- అమృత ప్రీతమ్ (భారతీయ రచయిత) జయంతి – 1919
- సినీగీత రచయిత, సాహితీకారుడు ఆరుద్ర జననం – 1925
- హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జననం – 1864
- చెన్నమనేని రాజేశ్వరరావు జన్మదినం – 1923
- ప్రముఖ చిత్రకారుడు బాపు మరణం – 2014
- భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం - 2020

"ఎదురు గాలికి గాలిపటం పైకి లేచినట్లే, విమర్శలు మనలో సాధించాలన్న తపనను పైకి లేచేలా చేస్తాయి" -మార్క్ ట్వైన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఎంబీబీఎస్ తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తి



2026–27 విద్యా సంవత్సరానికి తెలంగాణలో ఎంబీబీఎస్ ప్రవేశాల తొలి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా కళాశాలల వారీ సీట్ల కేటాయింపు జాబితాను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం సెప్టెంబర్ 3న విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు తమ కేటాయింపును పరిశీలించి, విశ్వవిద్యాలయం సూచించిన గడువులో సంబంధిత కళాశాలలో ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయాలి. అదే రోజు అభ్యర్థులకు తదుపరి చర్యలపై ప్రత్యేక నోటీసును కూడా విశ్వవిద్యాలయం విడుదల చేసింది. అభ్యర్థుల లాగిన్లో సైతం ఈ వివరాల్ని అందుబాటులో ఉంచింది.



తెలంగాణలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ వైద్య, దంత కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్‌ను సెప్టెంబర్ 1న కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం మళ్లీ తెరిచింది. ఇప్పటికే అర్హత సాధించిన నీట్–యూజీ అభ్యర్థులు నిర్దేశిత విధానంలో నమోదు చేసుకుని ప్రవేశ ప్రక్రియలో పాల్గొనవచ్చు. మేనేజ్‌మెంట్ కోటాలో బీ, సీ/ఎన్ఆర్ఐ కేటగిరీలకు సంబంధించిన నిబంధనలు, ఫీజులు, సీట్ల వివరాలు విశ్వవిద్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఉన్నాయి.

## మహబూబ్‌నగర్ వైద్య కళాశాలలో 149 పోస్టులు.. ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక

ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబ్‌నగర్‌లో వివిధ బోధనా, వైద్య పోస్టుల భర్తీకి 149 ఖాళీలతో నియామక ప్రకటన వెలువడింది. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రెసిడెంట్ తదితర పోస్టులకు అర్హులైన వైద్యుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. పోస్టును బట్టి ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ వంటి అర్హతలు అవసరం. ఎంపిక ఇంటర్వ్యూ విధానంలో జరగనుండగా, దరఖాస్తుల చివరి తేదీ సెప్టెంబర్ 15గా ఉంది. అలాగే నల్గొండ వైద్య కళాశాలలో 57 పోస్టులకు, ఆసిఫాబాద్ వైద్య కళాశాలలో 99 పోస్టులకు సెప్టెంబర్ 11న ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు





మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఖాళీగా ఉన్న 125 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. స్థానికంగా అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎంపిక ప్రక్రియలో స్థానికత, విద్యార్హతలు, వయస్సు తదితర నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తుల చివరి తేదీ సెప్టెంబర్ 10గా ప్రకటించారు. వివిధ జిల్లాల్లోనూ అంగన్ వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది.

"మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది" - ఆస్కార్ వైల్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఐఐటీ హైదరాబాద్‌లో పరిశోధన అవకాశాలు.. సెప్టెంబర్ 9 వరకు దరఖాస్తులు



ఐఐటీ హైదరాబాద్‌లో కార్బన్ ప్రయోగశాలలో రెండు పోస్ట్ డాక్టరల్ ఫెలో పోస్టులకు పరిశోధన నియామకం కొనసాగుతోంది. సెప్టెంబర్ 9 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా పరిశోధన శాస్త్రవేత్త, ఇతర ప్రాజెక్టు పోస్టులకు కూడా వేర్వేరు ప్రకటనలు జారీ అయ్యాయి. పరిశోధన విభాగాన్ని బట్టి పీహెచ్‌డీ, ఇంజినీరింగ్, శాస్త్ర విభాగాల పీజీ అర్హతలు కోరుతున్నారు.



2026–27 విద్యా సంవత్సరంలో తెలంగాణ పాఠశాలల్లో 10 బ్యాగ్ లేని రోజులను అమలు చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ రోజుల్లో విద్యార్థులను సాధారణ పాఠ్యపుస్తకాల బరువుకు దూరంగా ఉంచి అనుభవాత్మక, సృజనాత్మక, నైపుణ్య ఆధారిత కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయడం లక్ష్యం. జాతీయ విద్యా విధానం–2020లోని అనుభవాత్మక విద్యా విధానానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## తపాలా శాఖలో 23,757 గ్రామీణ డాక్ సేవక్ పోస్టులు



తపాలా శాఖ దేశవ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవక్ నియామకానికి 23,757 పోస్టులతో ప్రక్రియ ప్రారంభించింది. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు శాఖ నిర్దేశించిన విధానంలో సెప్టెంబర్ 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, డాక్ సేవక్ పోస్టులు ఇందులో ఉన్నాయి. పరీక్షకు బదులుగా పదో తరగతి మార్కుల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసే విధానం ఈ నియామకంలో కీలకం.

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 01

- ఇండియన్ స్టాండర్డ్ టైమ్ భారతదేశం అంతటా ప్రవేశపెట్టబడింది – 1947
- శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపించబడింది – 1901
- భారత మాజీ లోక్‌సభ స్పీకర్ పిఎ సంగ్మా జన్మదినం – 1947

“మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది” - ఆస్కార్ వైల్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఎస్ఎస్‌సీ జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం



కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీర్ల నియామకానికి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ జూనియర్ ఇంజినీర్ పరీక్ష–2026 దరఖాస్తులను సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభించింది. మొత్తం 1,748 పోస్టులకు సెప్టెంబర్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత ఇంజినీరింగ్ డిగ్రీ లేదా డిప్లొమా అర్హతలు పోస్టును బట్టి వర్తిస్తాయి.



ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో అధికారుల, కార్యాలయ సహాయకుల నియామకానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ ప్రక్రియ ప్రారంభించింది. 13 వేలకుపైగా పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గ్రూప్–ఎ అధికారుల పోస్టులతో పాటు గ్రూప్–బీ కార్యాలయ సహాయకుల పోస్టులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా గ్రామీణ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం కోరుకునే అభ్యర్థులు అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 02

- ప్రపంచ కొబ్బరి దినోత్సవం
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి మరణం – 2009
- తిరుపతి లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించబడింది – 1954
- తెలుగు పాత్రికేయ రంగ ప్రముఖుడు, నండూరి రామమోహనరావు మరణం – 2011

"మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది" - ఆస్కార్ వైల్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## 7,437 ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలపై టీజీపీఆర్బీ ఛైర్మన్ తో ప్రత్యేక లైవ్




రాష్ట్రంలో ఏ నోటిఫికేషన్ వెలువడిందంటే దానికి సర్వ సన్నాహాలతో టిసాట్ నెట్వర్క్ సిద్దంగా ఉంటుంది. అలా 7437 పోస్టులతో వెలువడిన ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏకంగా పరీక్షల నియామక బోర్డ్ ఛైర్మన్ వీవీ శ్రీనివాసరావు తో ప్రత్యేక లైవ్ షోను నిర్వహించింది. గంటన్నర పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్ను అభ్యర్థులు నేరుగా ఫోన్ ద్వారా తమ సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. వయోపరిమితి సడలింపు మొదలు సిలబస్, ఆయా ప్రాంతాల వారీ ఖాళీలు, రోస్టర్ కేటాయింపులు ఇలా నియామక పరీక్ష గురించిన సంపూర్ణ సమాచారం అందించారు ఇదే కాక శారీరక దారుఢ్య పరీక్షలకు సైతం అవసరమైన సంపూర్ణ గైడెన్స్ తో కూడిన కార్యక్రమాలను గత వారం పాటు లైవ్ ప్రసారాలు చేసింది. దాదాపు 13 సబ్జెక్టులకు సంబందించిన విషయ నిపుణులతో లైవ్ పాఠ్యాంశాలు చెప్పించడమే కాక, అభ్యర్థుల సందేహాల్ని నివృత్తి చేసింది, వీటితో పాటు పూర్తి సెలబస్ డిజిటల్ రూపంలో తయారుచేసి ప్రసారం చేస్తుంది టిసాట్ నెట్వర్క్.

## Telangana Police Recruitment Board

| |
|---|
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Partnership (Part-1) (భాగస్వామ్యం) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India: షోడశ మహాజనపదాలు \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge: History of Computers - History & Memory \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Partnership (Part-2) (భాగస్వామ్యం) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - New Religion Buddhism (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge: Computer Hardware And Input Output Devices \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Percentages (శాతములు) (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - New Religion Buddhism (Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge: Networking & Communication \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Percentages (శాతములు) (Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Jainism (జైన మతము) \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge: Computer Software \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Profit & Loss (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Foreign Invasions \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge: Computer Network \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : భారతదేశం ఉనికి \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Profit & Loss (లాభ - నష్టములు) (Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - మౌర్య సామ్రాజ్యం ( Part-1) \| T-SAT |

"తాత్కాలికంగా వచ్చే కష్టాలు భవిష్యత్తులో మన మంచి కోసమే అని తలచే వారు ఎప్పుడూ బాధపడరు" - కబీర్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| TGPRB - 2026 \| Telangana Movement (Paper-1) - తెలంగాణలో కళలు - వాస్తు శిల్పం \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : భారతదేశం – విస్తీర్ణం \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Profit & Loss (లాభ - నష్టములు) (Part-3) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - మౌర్య సామ్రాజ్యం ( Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement (Paper-1) - తెలంగాణలో గిరిజనులు - పండుగలు(part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : Physiographic Divisions Of India \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 03

- కిషన్ మహారాజ్ జయంతి (తబ్లా మాస్ట్రో) – 1923
- డాక్టర్ ముల్లాపుడి హరిశ్చంద్ర ప్రసాద్ మరణం (ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆంధ్ర బిర్లా) – 2011
- సుప్రసిద్ధ కవి మరియు రచయిత కొసరాజు జననం – 1905
- డాక్టర్ రంగస్వామి నరసింహన్ మరణం (ది డిజైనర్ ఆఫ్ ఇండియాస్ ఫస్ట్ జనరల్ పర్పస్ డిజిటల్ కంప్యూటర్ టిఫ్రాక్ 1959 లో) – 2007
- కార్ల్ డేవిడ్ ఆండర్సన్ పుట్టినరోజు (అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త, ఎలక్ట్రాన్ వ్యతిరేక కణమైన పాసిట్రాన్‌ను కనుగొన్నారు) – 1905
- భారతదేశ ప్రముఖ రచయిత్రి కిరణ్ దేశాయ్ పుట్టినరోజు - 1971

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి) ఆధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో టైం అండ్ వర్క్, సింపుల్ ఇంట్రెస్ట్ అండ్ కాంపౌండ్ ఇంట్రెస్ట్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. మాథమాటిక్స్ లో భాగంగా నంబర్ సిస్టమ్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.


"అత్యంత అదృష్టవంతులు ఎవరంటే అభినందించడం తప్ప అసూయపడటం తెలియనివారు" - కన్‌ఫ్యూషియస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| General Science Chemistry: Metallurgy (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge: International Boundaries of India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Verbal Reasoning - Coding & Decoding (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Fluid Mechanics (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science: Chemistry - Acids, Bases & Salts (ఆమ్లాలు, క్షారాలు, లవణాలు) |
| RRB - ALP - 2026 \| General Knowledge: International Organizations & Headquarters \| T-SAT |
| RRB - ALP - 2026 \| Verbal Reasoning - కోడింగ్ - అసమానతలు \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Fluid Mechanics (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time and Work (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time and Work (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Time And Distance (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time And Distance (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Simple Interest & Compound Interest (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 5) \| T-SAT |

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




లంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ మూవ్మెంట్ లో సకల జనుల సమ్మె, తెలంగాణ మార్చ్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో సెంట్రల్ గవర్న్ మెంట్ పాలసీ పాఠాలతో పాటు జనరల్ ఇంగ్లీష్ లో భాగంగా టైప్స్ ఆఫ్ సెంటెన్సెస్, ఆర్టికల్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

"ఓర్పుతోపాటు నేర్పు ఉన్న వారికి ఏ పనిలోనైనా విజయం తథ్యం" - విలియం షేక్స్పియర్

Continuation...

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History: భారతదేశంలోకి యూరోపియన్లు రాక (Part-2) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations: India - Asian Nations (India-Mongolia) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: తెలంగాణ ఉద్యమంలో సాహిత్య రూపాలు - సాంస్కృతిక భావనలు |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Conjunction \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History: భారతదేశంలో బ్రిటిష్ రాజ్య స్థాపన - పరిపాలన \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations: India - Asian Nations (INDIA-UAE) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: సహాయ నిరాకరణ ఉద్యమం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Interjection \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History: భారతదేశంలో బ్రిటిష్ రాజ్య స్థాపన (పార్ట్ - 2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Polity & Constitution: Introduction \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: సకల జనుల సమ్మె \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Subject, Predicate and Types of Sentences \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History: 1857 తిరుగుబాటు (Revolt) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Polity & Constitution: అధికారాల విభజన సిద్ధాంతం |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: మిలియన్ మార్చ్, తెలంగాణ మార్చ్ \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Articles (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History : మత సంస్కరణోద్యమాలు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Polity & Constitution: Source \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: JAC ఇతర నిరసన కార్యక్రమాలు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English : Articles (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History : సంఘికా మత సంస్కరణ ఉద్యమాలు (PART-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Polity & Constitution: Evolution Of Constitution Timeline (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం వైఖరి \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English : Spelling Rules \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History : భారత జాతీయ కాంగ్రెస్ (PART-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Polity & Constitution: Evolution Of Constitution Timeline (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: పార్లమెంటులో తెలంగాణ బిల్లు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English : Question Tags \| T-SAT |

"ఆటంకాలెదురయ్యే కొద్దీ మనం మరింత దృఢంగా ఆ పనిని పూర్తి చెయ్యాలనే పట్టుదలను పొందాలి" - బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్ : ప్రత్యేక అవగాహన తరగతులు




టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్ కోర్సుల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఎనిమిది నుండి ఎనిమిది గంటల ముప్పై నిమిషాల వరకు, విద్య ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి తొమ్మిది గంటల ముప్పై నిమిషాల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్ లో ఇంట్రడక్షన్ టు టూరిజం, హిస్టరీ అండ్ ఎవల్యూషన్ టూరిజం, మోటివేషన్ ఫర్ ట్రావెల్ టూరిజం పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.


## Tourism & Travel Management

| |
|---|
| Tourism & Travel Management : Module 1 \| Introduction To Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 2 \| History & Evolution of Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 3 \| Tourism Terminology & Concepts \| T-SAT |
| Tourism & Travel Management: Module 4 \| Motivation For Travel \| T-SAT |
| Tourism & Travel Management: Module 5 \| Stakeholders Of Tourism (Part-1) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 04

- భారత స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయి నౌరోజీ జననం – 1825
- గూగుల్ స్థాపించబడిన రోజు – 1998
- భూపేంద్రనాథ్ దత్తా (విప్లవాత్మక, స్వాతంత్ర్య సమరయోధుడు) పుట్టినరోజు – 1880
- ప్రసిద్ధిచెందిన తెలుగు రచయిత కొమ్మూరి వేణుగోపాలరావు జననం – 1935
- పోలీస్ ఉన్నతోద్యోగి, "కడప పులి" గా పేరుగాంచిన చదలవాడ ఉమేశ్ చంద్ర మరణం – 1999

## Gs for all CE - టి-సాట్ ద్వారా పోటీ పరీక్షల్లో విజయం మీ సొంతం




పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగం సాధించాలనే మీ కల నెరవేరాలంటే పక్కా ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ చాలా అవసరం. అభ్యర్థుల ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకునే టి-సాట్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' పేరిట అద్భుతమైన తరగతులను అందిస్తోంది. సబ్జెక్ట్ నిపుణుల నేతృత్వంలో పరీక్షలకు అవసరమైన ప్రతి అంశాన్ని ఎంతో సులభంగా వివరిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ కోర్సు ఒక దిక్సూచిలా ఉపయోగపడుతుంది. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని మీ ప్రిపరేషన్‌ను మరింత పకడ్బందీగా చేసుకోండి.

"తీరిక లేకుండా మంచి పనుల్లో నిమగ్నమై ఉండేవారు నిత్యం సంతోషంగా ఉంటారు" - ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian Economy - Industrial Sector (Part-1)\| General Studies for All Competitive Exams |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన (Part-2) \| GS for all CE \| T-SAT |
| General English - Parts of Speech - Conjunction \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Telangana Rashtra Samithi Erpatu \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Industrial Sector (Part-2) \| General Studies for All Competitive Exams \|\| TSAT |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన (Part-3) \| GS for all CE \| T-SAT |
| General English - Articles \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - 2004 Ennikala Pottulu - Parinamalu \| General Studies for All Competitive Exams |
| Indian Economy - Industrial Sector (Part-3) \| General Studies for All Competitive Exams \|\| TSAT |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ & స్థానిక పాలన (Part-4)\| General Science for all CE |
| General English - Subject - Verb Agreement \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - 2009 Ennikala Nepadyam (2009 ఎన్నికల నేపథ్యం) \| General Studies for All CE |
| Indian Economy - Industrial Sector (Part-4) \| General Studies for All Competitive Exams \|\| TSAT |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ & స్థానిక పాలన (Part-5)\| General Science for all CE |
| General English - Spotting Errors \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Hyderabad Freezone Vivadam \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Indian Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| General Science for all CE \| T-SAT |
| General English - Fill in the Blanks (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Telangana JAC Avirbhavam \| General Studies for All Competitive Exams |
| Indian Economy - Service Sector (సేవ రంగం) (Part - 2) \| General Studies for All Competitive Exams |
| Public Policy - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| General Science for all CE \| T-SAT |
| General English - Fill in the Blanks (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Srikrishna Committee \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Service Sector (సేవా రంగం) (Part - 3) \| General Studies for All Competitive Exams |
| Public Policy - విధాన మూల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| General Science for all CE \| T-SAT |
| General English - Active Voice and Passive Voice \| General Studies for All Competitive Exams \| T-SAT |

"ఆటంకాలెదురయ్యే కొద్దీ మనం మరింత దృఢంగా ఆ పనిని పూర్తి చెయ్యాలనే పట్టుదలను పొందాలి" - బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

EMPLOYMENT News



ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(IBPS) గ్రామీణ బ్యాంక్, హైదరాబాద్ - డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ - రీసెర్చ్ సెంటర్ ఇమరత్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ - గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) - సెంట్రలైజ్డ్ రిక్రూట్ మెంట్ బోర్డు తదితర సంస్థల్లో పలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

## EMPLOYMENT News

- ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(IBPS) గ్రామీణ బ్యాంక్ లో – ఆఫీస్ అసిస్టెంట్(క్లర్క్), ఆఫీసర్ (PO స్కేల్- I, II, III) పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులు
- హైదరాబాద్ –డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ - రీసెర్చ్ సెంటర్ ఇమరత్ లో రీసెర్చ్ అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టులు
- హైదరాబాద్ - న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ లో ఐటీఐ ట్రేడ్, డిప్లొమా ఇంజనీరింగ్, గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ పోస్టులు
- జోద్ పూర్ - ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ - గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో ఇంజినీర్ పోస్టులు
- కొచ్చిన్ షిప్ యార్డ్ లో షిప్ డ్రాఫ్ట్స్ మన్ ట్రైనీ పోస్టులు
- ఉద్యోగం: జోద్ పూర్ - ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ - గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో ఇంజినీర్ పోస్టులు
- ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో మేనేజర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ - గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో ఇంజినీర్ పోస్టులు
- హైదరాబాద్ - న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- హైదరాబాద్ - న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ లో ఐటీఐ ట్రేడ్, డిప్లొమా ఇంజనీరింగ్, గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ పోస్టులు
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) - సెంట్రలైజ్డ్ రిక్రూట్ మెంట్ బోర్డులో సైంటిస్ట్/ఇంజినీర్ ‘ఎస్సీ’ పోస్టులు
- కెనరా బ్యాంక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ లో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ మేనేజర్ తదితర పోస్టులు

“సంజాయిషీలు ఇచ్చుకుంటూ పోతే సమయం వృథాయే. తెలిసిన వాళ్లకి అది అవసరం లేదు, తెలియని వాళ్లకి చెప్పనవసరం లేదు” - జార్జ్ బెర్నార్డ్ షా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...


- న్యూడిల్లీ - భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ - నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ లో సైంటిఫిక్ టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు
- తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ లో అసిస్టెంట్ మేనేజర్, ఇంజినీర్, డిప్యూటీ మేనేజర్, చీఫ్ మేనేజర్ తదితర పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ - వెస్టర్న్ రైల్వేలో స్పోర్ట్స్ కోటాలో వివిధ పోస్టులు
- సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్, సీనియర్ ఇంజినీర్, జనరల్ మేనేజర్, అకౌంట్స్ ఆఫీసర్ తదితర పోస్టులు
- నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- కాన్పూర్ - చత్రపతి షాహూ జీ మహారాజ్ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ పోస్టులు
- న్యూడిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీలో గ్రూప్ – ఏ ఇంజినీర్ పోస్టులు
- అగర్తలా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్ - 2 పోస్టులు
- ముంబై - బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్ పోస్టులు

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 05

- భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవము (సర్వపల్లి రాధాకృష్ణన్ జయంతి) – 1888
- భారతరత్న మరియు నోబెల్ శాంతిబహుమతి గ్రహీత మదర్ తెరెసా మరణం – 1997
- భారతదేశపు రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జననం – 1888
- భారతీయ శాస్త్ర పరిశోధకుడు హోమీ సేత్నా మరణం - 2010


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## తాజా అంశాలతో విజయానికి సిద్ధమవుదాం




ప్రస్తుత పోటీ పరీక్షల ప్రపంచంలో కరెంట్ అఫైర్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. విద్యార్థులు, జాబ్ ఆస్పిరెంట్స్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతి వారం ముఖ్యమైన కరెంట్ అఫైర్స్ అంశాలను డిజిటల్ క్లాసెస్ ద్వారా అందిస్తుంది టి-సాట్. గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఈ తరగతులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. గత వారం అంతర్జాతీయ అంశాల్లో ప్రధానంగా నేపాల్‌లో సంభవించిన వరదలు, వాటి ప్రభావంతో పాటు మరిన్ని అంతర్జాతీయ విషయాల గురించి విషయ నిపుణులు వివరించారు. టి-సాట్ అందించే కరెంట్ అఫైర్స్‌తో జ్ఞానాన్ని పెంచుకుని, విజయానికి మరింత చేరువవుదాం

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 06

- శరత్ చంద్రబోస్ జన్మదినం (రాజకీయవేత్త, భారత స్వాతంత్ర్య కార్యకర్త) – 1889
- ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ పెరుగు శివారెడ్డి మరణం – 2005
- తెలుగు ఆచార్యుడు తూమాటి దోణప్ప మరణం (రచయిత, తెలుగు విశ్వవిద్యాలయం మొదటి వైస్ ఛాన్సలర్) – 1996

## మనోమిత్ర: డ్రగ్స్ బారిన పడిన పిల్లలు.. తల్లిదండ్రులు గమనించాల్సిన సంకేతాలు




పిల్లల ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చే కోపం, చిరాకు, ఒంటరిగా ఉండటం, చదువుపై ఆసక్తి తగ్గడం, నిద్ర వేళల్లో మార్పులు, తరచూ డబ్బులు అడగడం, కొత్త స్నేహితుల గురించి తల్లిదండ్రులకు చెప్పకపోవడం వంటి మార్పులను చాలాసార్లు సాధారణ వయసు మార్పులుగానే భావిస్తుంటారని సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ దేవికా రాణి తెలిపారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇవే డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగానికి హెచ్చరిక సంకేతాలుగా ఉండవచ్చని ఆమె వివరించారు. అదే సమయంలో, పిల్లల్లో కనిపించే ప్రతి మార్పును డ్రగ్స్ వాడకానికి సంకేతంగా భావించడం సరికాదని స్పష్టం చేశారు. పిల్లలు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వైపు ఎందుకు ఆకర్షితులవుతున్నారో ఆమె వివరించారు. స్నేహితుల ఒత్తిడి, కొత్తగా ఏదైనా ప్రయత్నించాలనే ఆసక్తి, చదువుల ఒత్తిడి, ప్రేమలో సమస్యలు, కుటుంబ కలహాలు, ఒంటరితనం, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాలు పిల్లలను మత్తు పదార్థాల వైపు నడిపించే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్ వాడుతున్న పిల్లల్లో ప్రవర్తన, చదువు, నిద్ర, ఆకలి, బరువు, స్నేహాలు, డబ్బు విషయంలో కనిపించే మార్పుల గురించి వివరించారు. కళ్లలో ఎర్రదనం, మాట తడబడటం వంటి శారీరక లక్షణాలు కనిపించినప్పటికీ, ఒక్క లక్షణం ఆధారంగా డ్రగ్స్ వాడుతున్నారని నిర్ణయించకూడదని సూచించారు. పిల్లలతో ఈ విషయంపై తల్లిదండ్రులు ఎలా మాట్లాడాలి, అనుమానం వచ్చిన వెంటనే మందలించడం లేదా నిందించడం ఎందుకు సమస్యను మరింత పెంచుతుందో వివరించారు. పిల్లలను "చెడ్డవాళ్లు" అని ముద్ర వేయకుండా, వారి సమస్యను అర్థం చేసుకుని ప్రేమతో, నమ్మకంతో మాట్లాడాలని సూచించారు. అవసరమైనప్పుడు సైకాలజిస్ట్, సైకియాట్రిస్ట్ లేదా డీ-అడిక్షన్ నిపుణుల సహాయం తీసుకోవాలని తెలిపారు. టీనేజ్ వయసులో మెదడు ఇంకా అభివృద్ధి చెందుతుండటంతో డ్రగ్స్ వినియోగం వారి మెదడు, ప్రవర్తన, చదువు మరియు భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. "ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమీ కాదు" అనే భావన ప్రమాదకరమని హెచ్చరించారు. డీ-అడిక్షన్ చికిత్స తర్వాత కూడా పిల్లలకు కుటుంబం నుంచి నిరంతర మద్దతు, మంచి కమ్యూనికేషన్, ఆరోగ్యకరమైన వాతావరణం అవసరమని తెలిపారు. పిల్లలను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని చెప్పారు. చివరిగా, పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను నిర్లక్ష్యం చేయకుండా గమనించడం, పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవడం ద్వారా డ్రగ్స్ సమస్యను తొలిదశలోనే గుర్తించి పిల్లల భవిష్యత్తును కాపాడుకోవచ్చని డాక్టర్ దేవికా రాణి సూచించారు.

"భయపడటం ఎప్పుడు మానేస్తామో అప్పుడే మన జీవితం మొదలైనట్లు" - చెగువేరా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## రైతుమిత్ర: వానాకాలం కూరగాయల సాగులో మెళకువలు



కూరగాయల సాగులో అధిక వర్షం కారణంగా ఏర్పడే సమస్యలను బట్టి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలుసుకోవాల్సిన విషయాల గురించి శాస్త్రవేత్త డా. యు. స్రవంతి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని వానాకాలం కూరగాయల సాగులో మెళకువలు అనే అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉంది కనుక ఎలాంటి కూరగాయల సాగు అనుకూలమో వివరిస్తూ, ముందుగానే వర్ష సూచన గురించి రైతులకు భారత వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తెలియజేస్తుందని తెలుపారు.  అదే విధంగా సాగుకు అనువైన నేల తయారీ, విత్తే దూరం, కూరగాయల సాగులో వచ్చే తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, నీటి యాజమాన్యం పద్ధతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే కూరగాయల నారు పెంపకంలో తగిన పద్ధతులను పాటించడం, సరైన రసాయన ఎరువులను ఎంచుకోవడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

సెప్టెంబర్ 07th

RYTHUMITRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 10th

MANOMITHRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 11th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 12th

VYAVASAYAM

04:00PM – 05:00PM



"మండిన కొవ్వొత్తి మనది కానట్లే... గడచిన కాలమూ తిరిగిరాదు" - అంబేద్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| సెప్టెంబర్ 08th<br>HORTICULTURE<br>04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 09th<br>SAGUCHATTALU<br>04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 13th<br>Spoorthy<br>11:00AM – 12:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br>07:00AM – 07:30AM<br>07:30AM – 08:00AM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TGPRB - 2026 SI & CONSTABLE SPECILA<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 08:30PM 08:30PM – 09:00PM | సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>06:00 AM to 07:00 AM<br>07:00 AM to 08:00 AM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TGPRB - 2026 SI & CONSTABLE SPECIAL<br>08:00AM – 08:30AM<br>08:30PM – 09:00AM<br>09:00AM – 09:30AM<br>09:30AM – 10:00AM<br>సెప్టెంబర్ 13th<br>AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM<br>సెప్టెంబర్ 13th<br>MANOMITHRA<br>12:00PM – 01:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>DR. BROAU<br>01:00PM – 02:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>08:00AM – 08.30AM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 10:00PM<br>10:00PM – 11:00PM | సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM<br>09:00PM - 10:00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>09:30PM – 10.00PM<br>సెప్టెంబర్ 07th - సెప్టెంబర్ 13th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET